క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

పెనమలూరు: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పెనమలూరు గ్రామ పంచాయతీలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం చేశారు. సర్పంచి లింగాల భాస్కరరావు గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి శీలం సుమతి, వార్డు సభ్యులు గాలంకి లక్ష్మి, కొడాలి దీవెన, కంచర్ల విజయలక్ష్మి, రత్నకుమారి, శ్రీదేవి, వీరంకి రాఘవులు, వెంకటరామకృష్ణ పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ ఆధునికీకరణకు రూ.లక్ష విరాళం



రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునికీకరణ కోసం దాత గుంటక సత్యనారాయణరెడ్డి రూ.లక్ష సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాలరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం భూపాలరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్‌ను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా మార్పు చేయడానికి రూ.6 లక్షలు అంచనా వేసినట్లు తెలిపారు. ల్యాబ్ ఆధునికీకరణకు దాత ముందుకొచ్చి విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ కె. కోటేశ్వరరావు, పీడీ విజయవర్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

పెనమలూరు: గోసాల గ్రామ పంచాయతీ వైకుంఠపురంలో శ్రీకనకదుర్గ అమ్మవారిని ఆలయ నిర్మాణానికి సోమవారం స్థలాన్ని పరిశీలించారు. గతంలో అమ్మవారికి పూజలు ప్రైవేటు స్థలంలో భక్తులు చేసేవారు. అయితే ప్రైవేటు స్థల యజమాని తనస్థలాన్ని ఖాళీ చేయమనటంతో ప్రత్యామ్నయంగా మరో స్థలం చూసి ఆలయ నిర్మాణం చేయాలని స్థానికులు నిర్ణయించారు. ఈ మేరకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పార్థసారథి వచ్చిన సమయంలో ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఎమ్మెల్యే సూచనల మేరకు సర్పంచి సంగెపు శ్రీనివాసరావు వైకుంఠపురంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానికులకు చూపించారు. ఈ స్థలంలో ఆలయం నిర్మాణం చేయాలని నిర్ణయించారు. సర్పంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ గోసాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం, ఎమ్మెల్యే పార్థసారథి పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. గ్రామస్తుల అభివృద్ధే తమ లక్ష్యమన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి బెడ్‌షీట్ల వితరణ

గన్నవరం: సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వంతో పాటు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎంపీపీ అనగాని రవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం కోలవెంటి రాజకుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త కొడాలి జోసఫ్ రూ.20 వేల విలువైన 60 బెడ్‌షీట్లు, ఆరు పిల్లో కవర్లను సోమవారం అందజేశారు. నర్సుగా, నర్సింగ్ టీచింగ్‌లో రాజకుమారి అందించిన సేవలు అమూల్యమైనవని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నె సుందరరావు, మెడికల్ సూపరింటెండెంట్ సారమ్మ, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

పెనమలూరు: పెదపులిపాక గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన శ్రీ విజయ రాజరాజేశ్వరి శ్రీవిద్యాపీఠం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై ఏర్పాటు చేసిన చలివేంద్రంలో విద్యాపీఠాధిపతి శ్రీ వాసుదేవానందగిరి స్వామిజీ పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ, మినరల్ వాటర్ అందజేశారు. స్వామీజీ మాట్లాడుతూ వేసవి ముగిసేవరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పరిపాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకం



ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలు అందుకున్న సర్పంచ్‌లతో ఎంపీపీ నగేష్, జెడ్పీటీసీ గంగాభవాని



సర్పంచ్ సోనియాకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ



అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, ఈవోలతో ఎంపీపీ, జెడ్పీటీసీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శేషగిరిరావు



ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ సునీతాశర్మ, సర్పంచ్‌లు



ఉంగుటూరులో సర్టిఫికెట్లు అందుకున్న సర్పంచులతో ఎంపీపీ సరోజిని, ఎంపీడీవో శేషగిరిరావు

హనుమాన్‌జంక్షన్ రూరల్: పరిపాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమైనదని బాపులపాడు ఎంపీపీ యర్రగొర్ల నగేష్ అన్నారు. స్థానిక మహాత్మగాంధీ నగర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గానూ 11 గ్రామ పంచాయతీలకు మండలస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలకు అందజేశారు. శేరీనరసన్నపాలెం గ్రామానికి సుపరిపాలన, పచ్చదనం-పరిశుభ్రత, మౌలిక సదుపాయాల స్వయం సమృద్ధి, పేదరిక నిర్మూలన విభాగాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలను సర్పంచ్ అడపా అంజిబాబు అందుకున్నారు. ఆరోగ్యం, ఉమెన్ ఫ్రెండ్లీ, మౌలిక సదుపాయల స్వయం సమృద్ధి విభాగాల్లో బాపులపాడు గ్రామానికి అవార్డులు దక్కటంతో సర్పంచ్ సరిపల్లి కమలాబాయి స్వీకరించారు. వీరవల్లి గ్రామానికి ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, స్వయం సమృద్ధి, సుపరిపాలన, సామాజిక భద్రత విభాగాల్లో ద్వితీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులను సర్పంచ్ పిల్లా అనిత అందుకున్నారు. తాగునీటి సంవృద్ధి, ఉమెన్ ఫ్రెండ్లీ, చైల్డ్ ఫ్రెండ్లీ విభాగాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీగా బొమ్ములూరు అవార్డులను దక్కించుకుంది. పచ్చదనం-పరిశుభ్రత విభాగంలో వేలేరు ద్వితీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా నిల్చింది. ఉమెన్ ఫ్రెండ్లీ, చైల్డ్ ఫ్రెండ్లీ, పచ్చదనం-పరిశుభ్రత విభాగాల్లో తృతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా మల్లవల్లి అవార్డులను అందకుంది. సామాజిక భద్రత విభాగంలో కానుమోలు ఉత్తమ గ్రామ పంచాయతీగా నిల్చింది. తాగునీటి సంవృద్ధి, సామాజిక భద్రత విభాగాల్లో రేమల్లె గ్రామానికి అవార్డులు లభించాయి. ఆరోగ్యం, తాగునీరు సంవృద్ధి, చైల్డ్ ఫ్రెండ్లీ విభాగాల్లో కొయ్యూరు, పేదరిక నిర్మూలన విభాగంలో సిరివాడ గ్రామాలకు పురస్కారాలు దక్కాయి. సుపరిపాలన, పేదరిక నిర్మూలన విభాగాల్లో కాకులపాడు గ్రామానికి మండలస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డు లభించింది. ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీడీవో కె.ప్రభాకరరావు ఆయా గ్రామాల సర్పంచులకు పురస్కారాలను ప్రదానం చేశారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఎంపీడీవో బీఎల్‌వీ శేషగిరిరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజుతో పాటు మండలంలోని పలు పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 9 అంశాలలో పలు గ్రామాలకు మండల స్థాయి అవార్డులు బహూకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అవార్డులు అంశాలవారీగా ఇలా...

- పేదరికం లేని మెరుగైన జీవనోపాధులు అంశంలో మొదటి స్థానం నున్న, రెండవ స్థానం అంబాపురం, మూడవ స్థానం పి.నైనవరం
- ఆరోగ్యవంతమైన గ్రామం అంశంలో మొదటి స్థానం నున్న, రెండవ స్థానం గూడవల్లి, మూడవ స్థానం పాతపాడు
- బాలహిత గ్రామం అంశంలో మొదటి స్థానం జక్కంపూడి, రెండవ స్థానం పాతపాడు, మూడవ స్థానం పి.నైనవరం
- నీటి సంవృద్ధి గల గ్రామం అంశంలో మొదటి స్థానం పైడూరుపాడు, రెండవ స్థానం పాతపాడు, మూడవ స్థానం నున్న
- పరిశుభ్రమైన హరిత గ్రామం.. మొదటి స్థానం పాతపాడు, రెండవ స్థానం అంబాపురం, మూడవ స్థానం గూడవల్లి
- స్వయం సంపృద్ధి, మౌలిక సదుపాయములు కలిగిన గ్రామం అంశంలో.. మొదటి స్థానం గొల్లపూడి, రెండవ స్థానం నిడమానూరు, మూడవ స్థానం పాతపాడు
- సామాజికంగా సురక్షిత గ్రామం అంశంలో.. మొదటి స్థానం అంబాపురం, రెండవ స్థానం గూడవల్లి, మూడవ స్థానం జక్కంపూడి
- సుపరిపాలన కలిగిన గ్రామం అంశంలో.. మొదటి స్థానం పి.నైనవరం, రెండవ స్థానం పాతపాడు, మూడవ స్థానం నిడమానూరు
- లింగ సమానత్వం, మరింతగా గ్రామాభివృద్ధి గల పంచాయతీ అంశంలో.. మొదటి స్థానం పైడూరుపాడు, రెండవ స్థానం పాతపాడు, మూడవ స్థానం జక్కంపూడి

ఉత్తమ సర్పంచ్‌లు, ఈవోలకు అవార్డులు

గన్నవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ గౌసాని, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో అన్ని విభాగాల్లో సాధించిన ప్రగతి ఆధారంగా ఈ అవార్డులను అందజేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా పనిచేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కంకిపాడు: అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల్లో ప్రగతి సాధ్యమని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సోమవారం నిర్వహించారు. మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసాపత్రాలను అందించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దుర్గాప్రసాద్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెనమలూరు: మండలంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీ ఉద్యోగులకు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సునీతా శర్మ ప్రశంసాపత్రాలు అందజేశారు. మండలంలో 27 మంది గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించినందుకు వారిని అభినందించారు. మండల పరిధిలో పెనమలూరు పంచాయతీకి 6, పెదపులిపాకకు 9, వణుకూరుకు 7, చోడవరంకు 3, గోసాలకు 2 చొప్పున అవార్డులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాకర్ల వెంకటరత్నం, లింగాల భాస్కరరావు, గుంటూరు శ్రీనివాసచౌదరి, ఏవో లోయ శివశంకర్, ఈవోపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు

ఉంగుటూరు: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా సేవ చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో శేషగిరిరావుతో కలసి 9 విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు, గ్రామ సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వివరాలు ఇలా...

ఆరోగ్యకరమైన పంచాయతీ విభాగంలో...
చాగంటిపాడు, పెద అవుటపల్లి, తరిగొప్పల

నీటి సవృద్ధితో మౌలిక సదుపాయాలు గల పంచాయతీ విభాగంలో...
ఎలుకపాడు, తేలప్రోలు, ఉంగుటూరు

స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు గల విభాగంలో...
ఉంగుటూరు, ఆత్కూరు, వెల్దిపాడు

సామాజిక భద్రత కలిగిన గ్రామాలు
ఆముదాలపల్లి, గారపాడు, కొయ్యగూరపాడు

పేదరికంలేని, మెరుగైన జీవనోపాధుల గ్రామాలు
తేలప్రోలు, చాగంటిపాడు, నాగవరప్పాడు

సుపరిపాలన కలిగిన గ్రామాలు
వెల్దిపాడు, మానికొండ, ఆత్కూరు

పిల్లల స్నేహపూర్వక గ్రామాలు
తేలప్రోలు, ఆత్కూరు, కొయ్యగూరపాడు

పరిశుభ్రమైన, హరిత గ్రామాలు
కొయ్యగూరపాడు, తుట్టగుంట, వెన్నూతల

మహిళా స్నేహపూర్వక గ్రామాలు
కొయ్యగూరపాడు, గారపాడు, వెల్దిపాడు

ఆయా విభాగాలలో పైన పేర్కొన్న గ్రామాల సర్పంచులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, ఈవోపీఆర్డీ బాషా, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మండలంలోని అన్ని పంచాయతీల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటుచేశారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో మండల స్థాయి పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీలి కల్పన, ఎంపీడీఓ విమాదేవి, ఈఓఆర్డీ పీవీఎస్ మైథిలి, సర్పంచ్‌లు పానుగుమాటి బాలస్వామి, తుమ్మూరు సురేష్ రెడ్డి, కొడాలి ఆశాజ్యోతి, గెత్తం అనుపమ, త్రిపురం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బొమ్ములూరుకు జిల్లా ఉత్తమ పంచాయతీ పురస్కారం

హనుమాన్‌జంక్షన్ రూరల్: జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా బాపులపాడు మండలం బొమ్ములూరు ఎంపికైంది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ చేతుల మీదగా బొమ్ములూరు సర్పంచ్ కాటూరు విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో బొమ్ములూరుకు ఈ అవార్డు దక్కింది. సర్పంచ్ విజయభాస్కర్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ పంచాయతీ పురస్కారానికి ఎంపిక కావటానికి విశేష సేవలు అందించిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, పాఠశాలల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందించిన ప్రోత్సాహం, స్ఫూర్తితో భవిష్యత్‌లో మరింత అభివృద్ధి బాటలో పంచాయతీని నడిపిస్తామని సర్పంచ్ విజయభాస్కర్ తెలిపారు. మండలస్థాయిలోనూ నీటి సమృద్ధి, ఉమెన్ ఫ్రెండ్లీ, చైల్డ్ ఫ్రెండ్లీ విభాగాల్లోనూ బొమ్ములూరు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైంది.



కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న సర్పంచ్ విజయభాస్కర్

రాష్ట్ర ప్రజల సంక్షేమం సీఎం జగన్‌తోనే

ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు

కంకిపాడు: సీఎం జగన్‌తోనే రాష్ట్ర ప్రజల సంక్షేమం ముడిపడి ఉందని ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు అన్నారు. మండలంలోని గొడవర్రు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజాదరణ చూసి తట్టుకోలేకపోతున్నామని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు విజయ చంద్రశేఖర్, నాయకులు కాగిత రాజా రమేష్, చెన్ను బాబూజీ, యార్లగడ్డ రాజా, మాదు వెంకటేశ్వరరావు, మాదు రామారావు తదితరులు పాల్గొన్నారు.

75 మందికి కంటి పరీక్షలు

కంకిపాడు: ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సర్పంచి సీహెచ్ సురేష్‌కుమార్, ఉప్పలూరు పీహెచ్‌సీ ఆప్తాలమిక్ ఆఫీసర్ వీవీ రాజేష్‌కుమార్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. 60 ఏళ్లు నిండిన 75 మంది అవ్వాతాతలకు కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ సురేష్‌కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది సరళ, పద్మావతి, రాజ్యలక్ష్మి, రజిని, మెర్సీ, మానస, సచివాలయ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

ఉయ్యూరు: మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం హైజెనిక్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కిట్లను మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బాలాజీ అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు శంకర్‌నాథ్, హసన్, పోతురాజు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసాబేగం, శానిటరీ ఇన్‌చార్జి సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



గన్నవరం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని గన్నవరం సబ్‌కోర్ట్ జడ్జి కె.జయలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాది మూల్పూరు సతీ సక్కుబాయి సౌజన్యంతో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిదారుల సౌకర్యార్థం కూలింగ్ వాటర్‌ను సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన బార్ అసోసియేషన్‌ను అభినందించారు. ఇదే స్ఫూర్తితో వేసవిలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా స్వచ్ఛంద సంస్థలు, దాతలు కృషి చేయాలని కోరారు. పలు కోర్టుల జడ్జీలు రామచంద్రరావు, బి.శిరీష, గంగాభవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరివీధి వెంకయ్య, ప్రధాన కార్యదర్శి జాస్తి తాతారావు, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ సౌజన్యంతో గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు చోట్ల కూలింగ్ మిషన్లతో కూడిన చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద, రైవస్ కాలువ వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలను సోమవారం సర్పంచ్ వరి శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్రాలను కొనసాగిస్తామని వరి శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి ఘంటా రామ్మోహనరావు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పలూరులో...

కంకిపాడు: మండలంలోని ఉప్పలూరు గ్రామంలో చలివేంద్రాన్ని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటుచేయాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ సభ్యురాలు లాం పార్వతి, ఉపసర్పంచ్ బి.నాగేశ్వరరావు, ఈఓ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నేత లాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దుష్ట చతుష్టయం ఆటలు సాగవు

ఎమ్మెల్యే పార్థసారథి

ఉయ్యూరు: దుష్టచతుష్టయం ఆటలు సాగవని ఎమ్మెల్యే కె.పార్థసారథి అన్నారు. మండలంలోని చిన ఓగిరాల గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధితో రూపొందించిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. 7 లక్షల మంది గృహ సారథులు కోటి కుటుంబాలను కలిస్తే 70 లక్షల కుటుంబాలు మిస్డ్ కాల్ ఇచ్చి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారన్నారు. మెగా పీపుల్ సర్వేతో దుష్టచతుష్టయం ఆటలకు కాలం చెల్లినట్లయ్యిందన్నారు. చిన ఓగిరాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద గ్రామాభివృద్ధికి రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఈ నిధులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా సాగుతాయన్నారు. కార్యక్రమంలో కంకిపాడు జెడ్పీటీసీ బాకీ బాబు, పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సాయి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గారపాటి నాని, మత్తె ఉదయభాను, మంచిగంటి రమేష్, మంచిగంటి నాగేశ్వరరావు, ఒనగంటి సాంబశివరావు, కొడాలి విశ్వేశ్వరరావు, దోనేపూడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే పార్థసారథి



కంకిపాడు: రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే పార్థసారథి సూచించారు. ఉప్పలూరు పీఏసీఎస్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి నిర్వహించారు. చైర్మన్‌గా మాగంటి శ్రీనివాసరావు, సభ్యులుగా లాం శామ్యూల్, బడుగు కోటయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే పార్థసారథి నూతన పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతు సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో రూ.1590 కోట్లతో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు వెచ్చించిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీ బాబు, సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, దుర్గగుడి బోర్డు మాజీ సభ్యుడు నెరుసు సతీష్, అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, నాయకులు బందెల సుబ్బారావు, లాం సురేష్, బండి శ్రీనివాసరావు, పటాకుల శ్రీనివాసరావు, పిన్నబోయిన శ్రీనివాసరావు, చెన్నుబోయిన సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు పాఠశాల చారిత్రక సంపద

గన్నవరంరూరల్: పూర్వ విద్యార్థులు ఆయా పాఠశాలలకు చారిత్రక సంపదని ముస్తాబాద జెడ్పీహైస్కూల్ హెచ్ఎం ఎంవీ సుబ్బారావు అన్నారు. పూర్వ విద్యార్థులు వీఆర్ బొబ్బా రూ.50వేలు, గుడివాడ రామచంద్ర గుప్త రూ.25వేలు సోమవారం పాఠశాలకు వితరణగా అందజేశారు. పాఠశాలలో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని అంచనాలు వేయడంతో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి తమ వంతుగా ఈ సహాయం అందజేశారు. వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. 1981-82 వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 30న పాఠశాల ఆవరణలో జరుగుతుందని, తమతో పాటు మిగిలిన పూర్వ విద్యార్థులు కూడా పాఠశాలకు తమవంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పూర్వ విద్యార్థులు సుభానీ, జగన్నాథరావు, మొవ్వా వేణు, మిరియాల స్వామి తదితరులు పాల్గొన్నారు.